# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక

నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 144 పేజీలు : 8 వెల : రూ.2/- శనివారం 20 జూన్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## బ్యాంకర్ల కమిటీ సమావేశంలో
# రుణాలపై చర్చ

- రూ.3,86,249కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడి
- సిఎం చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల కమిటీ భేటీ



**అమరావతి, మన జనప్రగతి జూన్ 19:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఏపీ సచివాలయంలోని 5వ బ్లాక్‌లో శుక్రవారం మధ్యాహ్నం 235వ బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సీఎం చంద్రబాబు చర్చించారు. వ్యవసాయ రంగం, ఎంఎస్ఎంఈలు, స్వయం సహాయ సంఘాలు, కౌలు రైతులకు అందించిన రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.3,86,249కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు మిగతా2లో...

## హైదరాబాద్‌లో జనసేన పార్టీ
# కార్యాలయం



### మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్

- జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్

**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 19:** హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో మిగతా2లో...

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

విజయవంతంగా సూపర్ సిక్స్ హామీలు

కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయంలో రామ్మోహన్ నాయుడు




**శ్రీకాకుళం,మన జనప్రగతి జూన్ 19:** కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మిగతా2లో...

## నేడు అన్నదాత సుఖీభవ
# నిధుల విడుదల

- రూ.3,125 కోట్లు పంపిణీకి రంగం సిద్ధం
- 46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు లబ్ధి
- లింగంగుట్లలో అందచేయనున్న సిఎం చంద్రబాబు



**అమరావతి, మన జనప్రగతి జూన్ 19:** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ నిధులను ఎపి ప్రభుత్వం నేడు విడుదల చేయనుంది. శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగం గుంట్లలో జరిగే కార్యక్రమంలో ఈ నిధులను సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేయనున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి విడత నగదును అన్నదాతల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ.3,125 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ నగదు ద్వారా 46.85 లక్షల మంది మిగతా2లో...

## మలేషియాలో మంత్రి నారాయణ పర్యటన

- ఘన వ్యర్థాల నిర్వహణపై మంత్రి పరిశీలన



**అమరావతి, మన జనప్రగతి జూన్ 19:** మలేషియాలో ఏపీ మంత్రి నారాయణ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ, తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం వంటి ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ మిగతా2లో...

## క్వాంటం, డీప్‌టెక్, ఆర్టిఫిషియల్
# ఇంటెలిజెన్స్

- ఆయా రంగాల్లో కేంద్రంగా అమరావతి
- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ




**అమరావతి,మన జనప్రగతి జూన్ 19:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దూరదృష్టి, ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్వాంటం, డీప్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని మేధా టవర్స్‌లో రాష్ట్రంలోనే తొలి క్వాంటం ఇంక్యుబేటర్‌ను చండీగఢ్ యూనివర్సిటీ ఎండీ జై ఇందర్ సింగ్ సందు, క్వాంటం వ్యాలీ డైరెక్టర్ శ్రీధర్‌తో కలిసి మోహన కృష్ణ ప్రారంభించారు. ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన చండీగఢ్ యూనివర్సిటీ మిగతా2లో...

## సిఎం చంద్రబాబుతో సాయికృష్ణ తల్లి భేటీ



2లో

## మైనర్ల డ్రైవింగ్‌ను
# క్షమించేది లేదు

స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత


స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 19:** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. మిగతా2లో...

## పాఠశాలల్లోనే
# దేశ భవిష్యత్

- నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు
- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 19:** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ మిగతా2లో...



2లో

## 20 ప్రాంతాల్లో
# ఆధునిక ధాన్య సైలోలు

- ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు
- ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది.
- ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యధాతథం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

మనజనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
20 - 06 - 2026

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

(మొదటి పేజీ తరువాయి)

కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు.నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

**హైదరాబాద్, మన జనప్రగతి జూన్ 19:** రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఇకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷-రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల్గ÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# సిఎం చంద్రబాబుతో సాయికృష్ణ తల్లి భేటీ

**కుటుంబసభ్యులతో కలసి వెళ్లిన విజయలక్ష్మి**

**సాయికృష్ణ అదృశ్యంపై విచార జరుగుతోందన్న సిఎం**

**ఎంతటి వారినైనా వదలబోమని చంద్రబాబు హామీ**

**కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**అమరావతి, మన జనప్రగతి జూన్ 19:** విజయవాడలోని కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, కుటుంబసభ్యులు సీఎం చంద్రబాబును కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సాయికృష్ణ కుటుంబసభ్యులు శుక్రవారం కలిశారు. సాయికృష్ణ తల్లితో పాటు ఇతర కుటుంబసభ్యులను ఎమ్మెల్యే బోడెప్రసాద్ ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి తీసుకెళ్లారు. అనంతరం చంద్రబాబును సాయికృష్ణ కుటుంబసభ్యులు కలిశారు. తమకు న్యాయం చేయాలంటూ సాయికృష్ణ తల్లి కోరారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. సాయికృష్ణ అదృశ్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేయిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సీఐని సస్పెండ్ చేసి, దర్యాప్తును వేగవంతం చేశామని వెల్లడించారు. తప్పు చేసినవారు ఎంతటివారైనా ఉపేక్షించబోమని సాయికృష్ణ తల్లికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. తన కుమారుడి అదృశ్యంపై విచారణ జరిపి న్యాయం చేయాలని విజయలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఆమెకు సీఎం ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా ఉన్నతస్థాయి దర్యాప్తు చేయిస్తున్నామని తెలిపారు.



ఇప్పటికే సీఐని సస్పెండ్ చేసి దర్యాప్తును వేగవంతం చేశామన్నారు. సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చేస్తామని చెప్పారు. తప్పుచేసింది ఎంతటివారైనా ఉపేక్షించబోమన్నారు. కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. న్యాయం చేస్తామని సీఎం హామీ ఇవ్వడంపై విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని సీఎం చంద్రబాబుకు చెప్పామని సాయికృష్ణ మేనమామ ముళ్లపూడి నవరంగ్ తెలిపారు. కుటుంబసభ్యులతో సీఎంను కలిసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. సాయికృష్ణ తల్లి బాధను సీఎం చంద్రబాబు అర్థం చేసుకున్నారు. బాధ్యులైన అధికారులను శిక్షిస్తామని ఆయన చెప్పారు. మాలాంటి సామాన్యులకు న్యాయం జరగదని భావించాం. కానీ.. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చొరవతో న్యాయం జరుగుతుందనే నమ్మకం వచ్చింది. రాజకీయంగా మాకు ఎవరిపైనా ద్వేషం లేదు. న్యాయం చేయాలని మాత్రమే సీఎంను కోరాం. ఇలాంటి అన్యాయం మరో మనిషికి జరగకూడదని నవరంగ్ అన్నారు. సాయికృష్ణపై అనేక కేసులు ఉన్నాయి. ఇటీవల అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే వార్తలు వచ్చాయి. అయితే సాయికృష్ణ మిస్సయ్యాడంటూ పోలీసులు చెబుతున్నారు. పోలీసులే సాయికృష్ణను హతమార్చారని, లాకప్ డెత్ కింద కేసు నమోదు చేయాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. సీఐ నాగరాజును సస్పెండ్ చేయాడంతో పాటు.. ఈ కేసుకు సంబంధించి సీనియర్ ఐపీఎస్ అధికారిని దర్యాప్తు అధికారిగా నియమించింది.

# బ్యాంకర్ల కమిటీ సమావేశంలో రుణాలపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబుకు బ్యాంకర్లు వివరించారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1,17,357కోట్లు, ప్రాధాన్య రంగానికి రూ.5,19,693కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో రుణాల పంపిణీ 137 శాతం మేర ఉన్నట్లు సీఎంకు తెలిపారు. బ్యాంకర్లకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. మరోవైపు రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత విస్తరించేలా సహకారం అందించాలని కోరారు. కాగా, ఎస్ఎల్‌బీసీ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో ఆశిష్ పాండే, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగర్వాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏవో బషీర్, నాబార్డ్ జీఎం కేవీఎస్ ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

కొలువుదీరిన ఈ రెండేళ్లలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలు దశలవారీగా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో 'కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాకు మణి హారమైన మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. నేరడి బ్యారేజ్ అంతర్రాష్ట్ర వివాద పరిష్కారానికి కేంద్రంతో చర్చించి గెజిట్ నోటిఫికేషన్ సాధించామని వివరించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. అందువల్ల దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

# మలేషియాలో మంత్రి నారాయణ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పద్ధతులను మంత్రి అధ్యయనం చేస్తున్నారు. సెలాంగోర్ రాష్ట్రంలోని బుకిత్ తగర్ ఎన్విరో పార్క్‌ను సందర్శించారు. మలేషియాలో అతిపెద్ద శానిటరీ ల్యాండ్ ఫీలింగ్ ప్రాంతంగా బుకిత్ తగర్ పేరొందింది. ఘన వ్యర్థాలను పర్యావరణానికి హాని లేకుండా శాస్త్రీయ పద్ధతిలో పూడ్చిపెట్టే విధానాన్ని మంత్రి అధ్యయనం చేశారు. భూమి, నీరు కలుషితం కాకుండా వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా చేస్తున్నారో మంత్రికి అధికారులు వివరించారు. బెర్జయ గ్రూప్ నిర్మిస్తున్న హౌసింగ్ ప్రాజెక్టులను పరిశీలించనున్నారు. బెర్జయ గ్రూప్.. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండేలా ఇళ్లను నిర్మిస్తోంది.

# నేడు అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

రైతు కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. మరో వైపు శనివారం ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద నిధులను విడుదల చేస్తోంది. పశ్చిమ బెంగాల్ హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, ఏపీ ప్రభుత్వం ఒకే రోజు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి.ఇంకో వైపు జూన్ 30న రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు.


# క్వాంటం, డీప్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వామ్యంతో రాష్ట్ర యువతకు సువర్ణావకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్వాంటం ఇంక్యుబేటర్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లకు ప్రపంచ స్థాయి మెంటారింగ్, అత్యాధునిక క్వాంటం కంప్యూటింగ్ వనరులు, పరిశ్రమలతో అనుసంధానం, పెట్టుబడిదారులతో భాగస్వామ్య అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు ప్రపంచాన్ని నిర్దేశిరచే విప్లవాత్మక రంగమని అభివర్ణించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రపంచ స్థాయిలో రాణించాలని రాష్ట్ర యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో ధాత్రి రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు చండీగఢ్ యూనివర్సిటీ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మయూరి టెక్‌లో మన్నవ మోహన కృష్ణ అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా క్వాంటం టెక్నాలజీ, పరిశోధన, స్టార్టప్‌ల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఇంక్యుబేషన్ కార్యక్రమాల్లో పరస్పర సహకారానికి మార్గం సుగమం కానుంది. ఈ తాజా ఒప్పందంతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసినట్లయింది.

# మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)



సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉజ్వల భవిష్యత్తు

● మండగిరి పాఠశాలలో ఉచిత నోట్‌బుక్స్ కిట్ల పంపిణీ




**ఆదోని మన జనప్రగతి జూన్ 19:–**చిన్న వయస్సు నుంచే విద్యార్థులను చదువులో ప్రోత్సహిస్తే వారు విద్యాభ్యాసంలో ఉన్నత ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తును నిర్మించుకోగలరని ఆదోని మండగిరి టీడీపీ నాయకులు శ్రీనివాసచారి అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కె. మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు 19వ వార్డులోని మండగిరి ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా అభ్యసించడంతో పాటు, సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిష్ రవి, డిష్ ఈరన్న, మంజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు బ్యూరో తుగ్గలి మన జనప్రగతి జూన్ 19:–**ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం, రెవెన్యూ పరిపాలనలో పారదర్శకతను పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెండో పర్యటన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు పంపించి, వాటిని వేగవంతంగా మరియు నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. పరిష్కరించిన అర్జీలు, పరిశీలనలో ఉన్న అర్జీల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని, దరఖాస్తుల స్థితిని అర్జీదారులు సులభంగా తెలుసుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అప్పటికప్పుడు పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, కొంత సమయం అవసరమయ్యే సమస్యల విషయంలో పరిష్కార గడువును ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, డీఆర్వో సి.వెంకటనారాయణమ్మ, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# అగస్త్యేశ్వర ఆలయంలో వైభవంగా మహా కుంభాభిషేక మహోత్సవాలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 19:–**శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో జూన్ 15, 2026 సోమవారం ప్రారంభమైన పాంచాహ్నిక దీక్షా మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ శైవాగమ శాస్త్ర ప్రకారం శ్రీ రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారు, శ్రీ పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం శ్రీ అభయ వరద శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల మహా కుంభాభిషేక కార్యక్రమాలు 32 మంది వేద పండితుల ఆధ్వర్యంలో కడప జిల్లాలోనే విశిష్టంగా నిర్వహించబడుతున్నాయి. మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు ఉదయం గవ్యాంతర పూజలు, శ్రీ విద్యా పారాయణాలు, శ్రీ చండీ పారాయణాలు, పంచవింశతి కలశ స్నపనాలు, మూలమంత్ర జప తర్పణ హవనాలు, రుద్ర హవనం, నీరాజనం, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం యాగశాల అర్చనలు, మూలమంత్ర జప తర్పణ హవనాలు, రుద్ర మరియు మూలమంత్ర హోమాలు, కళా, మూర్తి, శాంతి, దిశా, తత్వానుసంధాన హోమాలు, వేద స్వస్తి, నీరాజనం, ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాలు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా, శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారి పవిత్ర హస్తాల మీదుగా మహా కుంభాభిషేకం వైభవంగా జరగనున్నందున భక్తాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# డిప్యూటీ ఎంపీడీఓగా రజనీష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

- పారిశుధ్యం,తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి 19:–**లక్కిరెడ్డిపల్లె మండల పరిషత్‌లో డిప్యూటీ ఎంపీడీఓగా మద్దిరేవుల గ్రామ పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ ఎంపీడీఓగా పనిచేస్తున్న ఉషారాణి తంబళ్లపల్లె మండలానికి ఎంపీడీఓగా పదోన్నతిపై బదిలీ కావడంతో ఈ పదవి ఖాళీగా ఏర్పడింది. దీంతో రజనీష్ రెడ్డికి పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పరిపాలనలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రజనీష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ప్రభుత్వానికి సంబంధించిన ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖరీఫ్ సీజన్‌కు విత్తనాలు, సబ్సిడీ ఎరువుల పంపిణీ

**ఆత్మనిర్భరతా మిషన్ కింద కందులు,సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు**

**అంతర్‌పంటలు,ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు: కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 19:–**2026 ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. శుక్రవారం తుగ్గలి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మనిర్భరతా మిషన్ కింద కందుల విత్తనాలు, సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియాను రైతులకు పంపిణీ చేశారు. తుగ్గలి మండలంలో 244.8 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. యూరియా బస్తా అసలు ధర రూ.1,457 కాగా, ప్రభుత్వం రూ.1,190 సబ్సిడీ అందించడంతో రైతులకు రూ.266.50కే అందుతోందన్నారు. ఆత్మనిర్భరతా మిషన్ కింద 8.8 క్వింటాళ్ల కందుల విత్తనాలు, 1,752 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. క్వింటా వేరుశనగ విత్తనాల ధర రూ.10,200 కాగా, 40 శాతం సబ్సిడీతో రైతులు రూ.6,120 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. అంతర్‌పంటలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ సూచించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ధృవీకరించిన విత్తనాలు, సబ్సిడీ ఎరువులను వినియోగించాలని పిలుపునిచ్చారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం రైతులకు కందులు, వేరుశనగ విత్తనాలు, యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తుగ్గలి నాగేంద్ర, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పెద్ద దస్తగిరి హత్యకు నాకు సంబంధం లేదు

**పెద్ద దస్తగిరితో ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవు**

**రాజకీయ ఎదుగుదల చూడలేక కుట్రలో భాగంగా కేసులో ఇరికించారు.**

**మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి**

**కడప మన జనప్రగతి జూన్ 19:–** పెద్ద దస్తగిరి హత్యకు నాకు ఎటువంటి సంబంధం లేదు. పెద్ద దస్తగిరి తో ఎలాంటి వ్యాపారం చేయలేదు. రాజకీయ ఎదుగుదల చూడలేక అక్రమంగా కేసులో ఇరికించారని వైఎస్ఆర్సిపి నాయకుడు మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి ఆరోపించారు. కడప నగరంలోని అంగడి వీధిలో ఉన్న తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలను ఓరవలేక కొంతమంది కుట్ర పని ఈ హత్య కేసులో ఇరికించారని తన అభిప్రాయం తెలిపారు. 22 సంవత్సరాల నుంచి రాజకీయ జీవితంలో ఎవరితో ఎలాంటి మనస్పర్ధలు ఏ అధికారితో గొడవలు లేవు. నాది మచ్చలేని రాజకీయ జీవితం. కొన్ని సంవత్సరాల ముందు మా అన్న చనిపోతే చాలా బాధ అనుభవించాము. అలాంటి బాధని తిరిగి ఎలాంటి తప్పు చేయని నేను మరొకసారి అనుభవిస్తున్నాను. నా నిర్దోషత్వాన్ని కోర్టు ద్వారా నిరూపించుకుంటాను. 5వ తేదీ పెద్ద దస్తగిరి హత్య జరిగితే 5వ తేదీ నుంచి 17వ తేదీ వరకు కడపలోనే ఉండి అనేక ధర్నాల్లోనూ పెళ్లిల్లోనూ ఫంక్షన్ లోనూ పాల్గొన్నాను. ఎవరు కూడా నన్ను అరెస్ట్ చేయలేదు. హంతకులకు నేను డబ్బులు, వాహనాలు అందించాలని ఆరోపణ చేస్తూ ఇరికించారు. కానీ వారింటికి ఎలాంటి ఆధారం లేదు. పెద్ద దస్తగిరి దగ్గర నాకు సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్స్ లేవు. మంచి మిత్రుని కోల్పోయామని అందరం బాధపడ్డాము. పార్టీ కార్యక్రమాల్లో ముందు ఉండి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వాడని, ధర్నాలలో పోలీసులు పెట్టిన కేసులు తప్ప, నా



సొంతంగా ఎలాంటి కేసులు లేవని తెలిపారు. కండిషన్ బెయిల్ మీద ఉన్నాను. వచ్చే రోజుల్లో మరొకసారి విలేకరుల సమావేశం పెట్టి పూర్తి వివరాలు అందిస్తానన్నారు. నా బాధలో మా కుటుంబం అండగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి రవీంద్రనాథ్ రెడ్డికి సురేష్ బాబుకు అంజాద్ భాషకు మసీమబాబుకు పాకా సురేష్ కు పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరికి శీధన్యవాదాలు తెలిపారు. నా మీద అక్రమ కేసులు ఆగవు నేను జగన్ తో రాజకీయంగా చేసే ప్రయాణం ఆగదు అన్నారు.

# యువ భారత ఆశయాలకు ప్రతీక రాహుల్ గాంధీ

**డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు**

**జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు,రక్తదాన శిబిరం నిర్వహణ**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 19:–**యువ భారత ఆశయాలకు ప్రతీకగా, దేశ యువతకు స్ఫూర్తిగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిలిచారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు క్రాంతి నాయుడు అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వివిధ సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ఐక్యతకు రాహుల్ గాంధీ కృషి చేశారని, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగుల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, 2029 ఎన్నికల్లో ఆయనను ప్రధానిగా చూడాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయని తెలిపారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది యువకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. తదుపరి రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, రాష్ట్ర నాయకుడు పాట్రిక్ డేవిడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న క్రాంతి నాయుడు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్‌సీ బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డీవీ సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏ. సూర్యప్రకాశ్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సజ్జాద్ హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలతతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం

**కర్నూల్ బ్యూరో మన జనప్రగతి జూన్ 19:–**ఈ నెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో ఉన్న జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి సందర్శించనున్న సందర్భంగా హెలిప్యాడ్, మైనింగ్ ఏరియా వ్యూ పాయింట్, ప్రాసెసింగ్ ప్లాంట్, బహిరంగ సభా ప్రాంగణ ఏర్పాట్లను కలెక్టర్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామ సమీపంలోని ఈస్టర్న్ ధార్వార్ క్రాటన్ ప్రాంతంలో అభివృద్ధి





చెందుతున్న జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు రాష్ట్ర ఖనిజ రంగ అభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెంపుకు, దేశీయ బంగారం ఉత్పత్తి వృద్ధికి దోహదపడనుందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1,000 టన్నుల ఖనిజాన్ని ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ప్లాంట్ పనిచేస్తోందని, ప్రతి టన్ను ఖనిజం నుంచి సగటున 1 నుంచి 1.5 గ్రాముల వరకు బంగారం వెలికితీయబడుతోందన్నారు. ప్రస్తుతం వార్షికంగా సుమారు 30 కిలోగ్రాముల బంగారం ఉత్పత్తి జరుగుతుండగా, విస్తరణ పనులతో ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరగనుందని తెలిపారు. తొలి ప్లాంట్ విస్తరణతో పాటు రెండో ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడుతున్నారని వెల్లడించారు. దేశంలో ప్రైవేట్ రంగంలో అభివృద్ధి చెందుతున్న తొలి బంగారు గనుల ప్రాజెక్టుల్లో జొన్నగిరి గోల్డ్ మైన్ ఒకటిగా గుర్తింపు పొందుతోందని, భవిష్యత్తులో దేశీయ బంగారం ఉత్పత్తి పెంపు, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషించనుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, డీఆర్ఓ సి. వెంకటనారాయణమ్మ, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు


## సిద్ధవటం కోట కందకంలోని చెట్ల తొలగింపు వేలం వాయిదా

**● పాటాదారులు రాకపోవడంతో నిర్ణయం తీసుకున్న పురావస్తు శాఖ అధికారులు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 19:–** మండల కేంద్రమైన సిద్ధవటం పురావస్తు శాఖ కోట చుట్టూ ఉన్న కందకంలోని చెట్లను తొలగించేందుకు శుక్రవారం నిర్వహించాల్సిన వేలం పాటను వాయిదా వేసినట్లు పురావస్తు శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ సూర్యప్రకాష్, జిల్లా పురావస్తు శాఖ అధికారి డాక్టర్ కా.రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా కందకంలోని చెట్ల తొలగింపునకు సంబంధించి దండోరా ద్వారా ప్రచారం నిర్వహించినప్పటికీ పాటాదారులు ఎవరూ హాజరు కాలేదన్నారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు వేచి చూసి వేలం పాటను వాయిదా వేసినట్లు తెలిపారు. తదుపరి వేలం నిర్వహణకు త్వరలో తేదీని నిర్ణయిస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంటీఎస్ స్వరూప్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మాణం..స్థానికుల ఆందోళన



**కడప మన జనప్రగతి జూన్ 19:–**కడప నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని శివానందపురంలో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రహదారిపై ఏకపక్షంగా నిర్మాణం చేపట్టడం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.ఈ నిర్మాణం జరిగి నాలుగు రోజులు గడిచినా మున్సిపల్ అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయానికి సమీపంలోనే ఈ ఆక్రమణ జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు ఆక్రమణను వెంటనే తొలగించి, రేకుల షెడ్డును అక్కడి నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకం



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 19:–**ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకమని వేంపల్లి డిప్యూటీ ఎంపీపీ షేక్ బాబా షరీఫ్ అన్నారు. పట్టణంలోని 229 పోలింగ్ కేంద్రం పరిధిలోని ప్రాంతాల్లో ఆయన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు పత్రాలు అందించి సర్ కార్యక్రమంపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ జాబితాలో తమ పేర్లు ఉన్నాయా లేవా అని తెలుసుకోవాలన్నారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా జరగనున్నాయని అందువల్ల ఓటు విలువను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా ఇప్పుడే సరిచూసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఈ సవరణ కార్యక్రమంలో నే కొత్త ఓటు నమోదు కోసం బిఎల్ఓ లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఎల్వోలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతపై అవగాహన సదస్సు

**● స్కూల్ బస్సులకు సీసీ కెమెరాలు తప్పనిసరి**

**● పులివెందుల ట్రాఫిక్ సిఐ ప్రసాద్ రావు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 19:–** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ సూచనలతో పులివెందుల పట్టణంలోని పాఠశాల బస్సులు,వాహనాల డ్రైవర్లు మరియు హెల్పర్లతో ట్రాఫిక్ సీఐ జి.ప్రసాద్ రావు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి సంబంధించి పలు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు.రహదారి ప్రమాదాలను అరికట్టడానికి,ఒకవేళ ప్రమాదం జరిగితే అది ఏ విధంగా జరిగిందో స్పష్టంగా తెలుసుకోవడానికి వీలుగా ప్రతి స్కూల్ బస్సుకు ఫ్రంట్,బ్యాక్ మరియు డాష్ బోర్డు కెమెరాలను తప్పనిసరిగా అమర్చాలని డ్రైవర్లను,యాజమాన్యాలను ఆదేశించారు.బస్సులలో విద్యార్థులను ఎక్కించేటప్పుడు,దించేటప్పుడు డ్రైవర్లు,హెల్పర్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సీఐ స్పష్టం చేశారు.పిల్లలు పూర్తిగా దిగిన తర్వాతే వాహనాన్ని కదిలించాలని ఇందులో ఎలాంటి అజాగ్రత్త వహించరాదని ఆయన పేర్కొన్నారు.ప్రతి స్కూల్ బస్సులో ప్రథమ చికిత్స కిట్ (ఫస్ట్ ఎయిడ్ కిట్),అత్యవసర ద్వారాలు (ఎమర్జెన్సీ డోర్స్) ఖచ్చితంగా అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు.దాంతో పాటు వాహనానికి సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్,డ్రైవింగ్ లైసెన్స్,ఆర్సీ మరియు ఇన్సూరెన్స్ వంటి అన్ని రకాల రికార్డులను అప్‌డేట్ చేసుకొని ఉంచుకోవాలని స్పష్టం చేశారు.డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని చిన్న పిల్లల ప్రాణాలతో ముడిపడి ఉన్నందున డ్రైవర్లు ఎంతో బాధ్యతగా తమ విధి నిర్వహణ చేయాలని సీఐ హెచ్చరించారు.ఈ అవగాహన సదస్సులో ట్రాఫిక్ సీఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని డ్రైవర్లకు,హెల్పర్లకు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కల్పించారు.

## సిద్ధవటం సీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా అధికారి

**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 19:–**మండల కేంద్రమైన సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శుక్రవారం కడప జిల్లా కమ్యూనిటీ హెల్త్ సూపరింటెండెంట్ అధికారి హిమదేవి తనిఖీ చేశారు. వైద్యశాలలోని అన్ని విభాగాల గదులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణంలో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని, పోస్టుమార్టం గది నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుని అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ చిరంజీవిరెడ్డి, డాక్టర్ ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలు సాగు చేసే రైతులకే యూరియా పంపిణీ

**- రైతులు అపోహలు వీడి రైతు సేవా కేంద్రాలను వినియోగించుకోవాలి: జేడీఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 19:–** రైతుల పంట పొలాలకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, ప్రతి రైతు పంటలు సాగు చేస్తేనే యూరియా పంపిణీ చేస్తామని వ్యవసాయ శాఖ జేడీఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. సిద్ధవటం వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సిద్ధవటం, జంగాలపల్లి, వెలుగుపల్లి, కమ్మపాలెం గ్రామాల రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు కేటాయించిన యూరియాను మూడు విడతలుగా అందజేస్తామని తెలిపారు. యూరియా కొరతపై రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, రైతు సేవా కేంద్రాల్లో అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రతి రైతు తమ చరవాణికి ఆధార్ లింక్ చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్‌రెడ్డి, కడప వ్యవసాయ శాఖ అధికారి సుమంత్‌రెడ్డి, ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**కడప మన జనప్రగతి జూన్ 19:–**కాశినాయన మండలంలోని ఓబులాపురం సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ఆదేశాల మేరకు, కాశినాయన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లూరు పెద్ద ఖాజావలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు స్వీట్లు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పుల్లూరు పెద్ద ఖాజావలి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. రాబోయే 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే కాశినాయన మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డిపల్లిలో యు.ఎఫ్.ఎస్ ధృవీకరణపై గ్రామ సభ

**● వివరాల సవరణకు జూన్ 24 వరకు గడువు: పులివెందుల ఎంపీడీఓ కృష్ణమూర్తి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 19:** పులివెందుల మండలం నల్లపరెడ్డిపల్లి స్వర్ణ గ్రామ కార్యాలయంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు.ఎఫ్.ఎస్) ధృవీకరణపై శుక్రవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా అందాలనే ఉద్దేశంతోనే ఈ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు.సర్వే పరిశీలనలో ప్రజలకు సంబంధించిన వివరాలలో ఏవైనా పొరపాట్లు ఉంటే సరిచేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన పేర్కొన్నారు.కులం,పేరు,వయస్సు లేదా ఇతర వ్యక్తిగత వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చును అని జూన్ 19 నుండి జూన్ 24 వరకు మాత్రమే ఈ సవరణలకు అవకాశం ఉంటుందన్నారు.ప్రజలు తమ వివరాలను సరిచూసుకుని, తప్పులు ఉన్నట్లయితే ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వివరాలను సరిచేసుకోవచ్చును అలాగే గ్రామ/వార్డు సచివాలయంలో సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ (డీఏ) లేదా వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీని కలిసి తగిన ఆధారాలతో (ఐడి ప్రూఫ్స్ ) రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించి వివరాలను సవరించుకోవచ్చు అన్నారు.భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను కచ్చితంగా సరిచూసుకోవాలని ఎంపీడీఓ కృష్ణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్వర్ణ గ్రామ సిబ్బంది,గ్రామ ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతి సిద్ధేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం..

**● బోర్డు సమావేశంలో చర్చించి నిధుల ఏర్పాటుకు చర్యలు**

**● శ్రీశైలం బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 19:–** సిద్ధవటం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరుతూ.. నాయకులు శుక్రవారం రాజంపేటలో శ్రీశైలం బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడును కలిసి వినతిపత్రం అందించారు. సిద్ధవటం బీజేపీ మండల అధ్యక్షుడు మంగేరి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జ్యోతి గ్రామంలోని సిద్ధేశ్వర ఆలయ అభివృద్ధి, అలాగే సిద్ధవటం పెన్నా నది ఒడ్డున ఉన్న శివాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జ్యోతి సిద్ధేశ్వర ఆలయ ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణం, ఆలయ గోపురం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరగా, బోర్డు సమావేశంలో చర్చించి దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తామని పోతుగుంట రమేష్ నాయుడు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కాకర్ల భాస్కర్ రెడ్డి, జ్యోతి రాజారెడ్డి, మాధవరం ఆనంద్ మోహన్ రావు, రాజేంద్ర ప్రసాద్, జంగాలపల్లి ముసలి బాలకృష్ణ రెడ్డి, బత్తల శ్రీధర్, కమ్మపాలెం కాశి, దిగువపేట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ విజయ్ కుమార్‌ను ఘనంగా సత్కరించిన జనసేన నాయకులు

**- ఓటర్ల జాబితా వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించాలని వినతి**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 19:–**మండల కేంద్రమైన సిద్ధవటంలో తహసీల్దార్ విజయ్ కుమార్‌ను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి సన్మానించి తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు, రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం జనసేన నాయకులు దేరంగుల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో జరుగుతున్న ఓటర్ల జాబితా వెరిఫికేషన్ (సర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన కుటుంబాలు, వివాహం అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన యువతులు, డబుల్ ఎంట్రీలు వంటి అంశాలను బీఎల్‌ఓలు ఇంటింటి పరిశీలన ద్వారా గుర్తించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన నూతన ఓటర్లను చేర్చడంతో పాటు, ఏ బూత్ పరిధిలో నివాసం ఉంటున్నారో అదే ప్రాంతంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దొంగ ఓట్లకు తావులేకుండా ఓటర్ల జాబితా శుద్ధి జరిగేలా బీఎల్‌ఓలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని తహసీల్దార్‌ను కోరారు. దీనిపై తహసీల్దార్ విజయ్ కుమార్ స్పందిస్తూ సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని ఇప్పటికే బీఎల్‌ఓలకు ఆదేశాలు ఇచ్చామని, మరోసారి స్పష్టమైన సూచనలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, రాష్ట్ర జనసేన పార్టీ చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబీ), జనసేన సీనియర్ నేత అతికారి చిన్న వెంకటయ్య, టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, ప్రముఖ జ్యోతిష్య పండితులు అనుమల చంద్రశేఖర్ స్వామి, నరేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
20 - 06 - 2026

# ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

● ట్రిబుల్ ఐటీలో ప్రవేశాల సందడి ● రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన విద్యార్థులు ● మొదటి రోజు 425 మందికి కౌన్సిలింగ్. ● మొదటి అడ్మిషన్ పొందిన నివాస్





**వేంపల్లె మన జనప్రగతి జూన్ 19:**–ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ విజయ ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్కే వ్యాలీ క్యాంపస్ లోని సెంట్రల్ లైబ్రరీ యందు అడ్మిషన్ల ప్రక్రియను డైరెక్టర్ ప్రారంభించారు. మొదటి రోజు 500 మంది అభ్యర్థులను కౌన్సెలింగ్కు పిలవగా 425 మంది విద్యార్థులు హాజరయ్యారు. ట్రిబుల్ ఐటీ లో అడ్మిషన్లు పొందేందుకు ఇడుపులపాయకు వచ్చిన విద్యార్థులు ట్రిబుల్ ఐటీ ముఖద్వారం ఎంట్రన్స్ గేటు వద్ద విద్యార్థులు టోకెన్లు తీసుకొని సెంట్రల్ లైబ్రరీ యందు తమ అడ్మిషన్ల ఫారాన్ని నింపి తమ అడ్మిషన్లను పొందారు. ట్రిబుల్ ఐటీ లో అడ్మిషన్లు పొందేందుకు వచ్చిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు భోజనం విశ్రాంతి సౌకర్యాన్ని ట్రిబుల్ ఐటీ అధికారులు ఏర్పాటు చేశారు. రేపు శనివారం 510 మందికీ అడ్మిషన్లు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఇడుపులపాయ ఎస్సై శ్రీ ప్రియ, ఏఓ రవికుమార్, అకాడమీక్ డీన్ రమేష్ కైలాష్, తదితర ట్రిపుల్ ఐటి అధికారులు పాల్గొన్నారు

# నేడు లక్ష తమలపాకుల - లక్షపత్రార్చన పూజ కార్యక్రమం

- సంజీవరాయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 19:**పులివెందుల పట్టణ పరిధిలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపాన కొలువై ఉన్న సంజీవరాయ ఆంజనేయ స్వామి ఆలయం ప్రతిష్ట జరిగి 41 రోజుల మండల కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నేడు లక్ష తమలపాకుల– లక్ష పత్రార్చన పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పూజ కార్యక్రమాలలో 100 మంది వరకు పాల్గొనవచ్చునని,పూజ కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారికి ఆలయం నిర్వాహకులు తమలపాకులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పూజ కార్యక్రమాలకు 516 రూపాయలు ఆలయం వారికి చెల్లించవలసి ఉంటుందని ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు ఆలయం వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని వివరాల కోసం 7780115171 నెంబర్ కు సంప్రదించవలెనని ఆలయ కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం భక్తిశ్రద్ధలతో హోమ పూజ పూర్ణాహుతి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేశారు.

# ఓటర్ల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్న ఎస్ఐఆర్: డా.బ్రహ్మారెడ్డి




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 19:**–దేశంలోని ఓటర్ల భవిష్యత్తును అత్యంత ప్రమాదంలోకి నెట్టేస్తున్న ప్రక్రియగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మారిందని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక నాయకులు డా.బ్రహ్మారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఏకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ...దేశంలో ఇప్పటివరకు ఎస్ఐఆర్ నిర్వహించిన రాష్ట్రాల్లో కోట్లాది మంది ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగించబడినట్లు పేర్కొన్నారు. బీహార్‌లో ఎస్ఐఆర్ పూర్తైన తర్వాత విడుదలైన తుది జాబితాలో ఒకే చిరునామాకు 900 మంది ఓటర్లు నమోదై ఉండగా, అక్కడికి వెళ్లి పరిశీలిస్తే ఒక్క ఓటరు కూడా లేరని వెల్లడైందన్నారు. దీంతో ఎస్ఐఆర్ నిజంగా దొంగ ఓట్లు, మరణించిన వారి ఓట్లను మాత్రమే తొలగిస్తుందనే హామీ లేదని విమర్శించారు. ఎన్నికల కమిషన్ బాధ్యత అభ్యర్థుల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించడం మాత్రమేనని, అయితే ప్రస్తుతం గెలిచిన అభ్యర్థిని ప్రకటించిన తర్వాతే ఓట్ల లెక్కింపు వివరాలు వెల్లడిస్తున్న పరిస్థితి ప్రజాస్వామ్య స్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రసాద్ మాట్లాడుతూ, 2002లో ఎక్కడ ఓటు వేశారో, ఏ బూత్‌లో వేశారో, పార్ట్ నంబర్ వంటి పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపితేనే ఓటు మ్యాపింగ్ జరుగుతుందన్నారు. లేదంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జూలై 14 నాటికి ఇంటింటి ఓటర్ సర్వే పూర్తిచేసి, జూలై 21న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలు లేని సమయంలో ఇంత తొందరపాటు ఎందుకనే ప్రశ్నలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయన్నారు. కొన్ని సాంకేతిక కారణాల పేరుతో ఓటర్ల హక్కులు దెబ్బతినే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జాతీయ అధ్యక్షుడు లోక్‌నాథ్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వ సురేష్, జిల్లా అధ్యక్షుడు పల్లవోలు రమణ, ప్రధాన కార్యదర్శి శివరాం, విరసం వరలక్ష్మి, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, డా. నరసింహారెడ్డి, మురుకూటి సూర్యనారాయణరెడ్డి, షఫీ, సత్యం, రామయ్య, దస్తగిరిరెడ్డి, మల్లేల భాస్కర్, లక్ష్మీదేవి, అడ్వకేట్ దాదాహయత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 19:**– ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి తక్షణ పరిష్కారం చూపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయం, పశుసంవర్ధక శాఖలు మరియు అనుబంధ విభాగాలకు సంబంధించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# రైతు సేవా కేంద్రాల సిబ్బందికి 'ఈ-పంట' నమోదుపై శిక్షణ

● ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరగాలి

● వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 19:**–రైతు సేవా కేంద్రాల సిబ్బంది నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని ఈ–పంట నమోదు మరియు ఎరువుల పంపిణీ కార్యక్రమాలను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని రోడ్లు మరియు భవనాల శాఖ అతిథి గృహ సమావేశ మందిరంలో రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఈ–పంట నమోదు మరియు పారదర్శక ఎరువుల పంపిణీ అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి పంట వివరాలను ఎప్పటికప్పుడు నిర్దేశిత ఆన్‌లైన్ విధానంలో (ఈ–పంట) ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలోఅందుబాటులో ఉంటూ రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులను సకాలంలో అందించాలన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్ కిరణ్ కుమార్ రెడ్డి సిబ్బందికి ఆన్‌లైన్ విధానాన్ని క్లుప్తంగా వివరించారు. దీని ద్వారా ఎరువుల పంపిణీని మరింత సులభతరం మరియు సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చక్రాయపేట, వేంపల్లి,వేముల,పులివెందుల మరియు లింగాల మండలాలకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొని, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, బాలగంగాధర్ రెడ్డి,ఓబులేసు, రమేష్,టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి,ఉద్యానవన శాఖ అధికారులు రాఘవేంద్ర రెడ్డి,దీప మరియు ఐదు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై 30న చలో విజయవాడ

● నాడు బాడీ డోర్ డెలివరీ నేడు మిస్టరీ

● ఈ రెండేళ్లలో ఏమి సాధించారని విజయోత్సవ సభలు

● రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు



**కాకినాడ మన జనప్రగతి జూన్ 19:**–రాష్ట్రంలో రైతులు, ముఖ్యంగా కౌలు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు. శుక్రవారం సీపీఐ కాకినాడ జిల్లా సమితి సమావేశాల సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతుండగా, కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణాలు కూడా అందడం లేదన్నారు. ఎన్నికల ముందు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ వాటిని అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ తరహాలో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్ ధరలు తగ్గించాలని, ఆక్వా రైతులకు ఫీడ్, సీడ్, విద్యుత్‌పై రాయితీలు కల్పించి రొయ్యలకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న నిర్వహించే 'చలో విజయవాడ' కార్యక్రమానికి సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవ సభలపై స్పందిస్తూ, ఈ కాలంలో ప్రజలకు చేసిన అభివృద్ధి పనులను బహిరంగంగా వెల్లడించాలని మధు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప స్టీల్ ప్లాంట్, సాగునీటి ప్రాజెక్టులు, ప్రభుత్వ విద్యాసంస్థలు, పేదలకు ఇంటి స్థలాల వంటి హామీల అమలుపై ప్రశ్నలు సంధించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తూ, భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సత్యనారాయణ, శాఖ రామకృష్ణ, ఏ. భవాని, బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దూర విద్యను అందరూ గౌరవించాలి



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 19:**–దూర విద్యను అందరూ గౌరవించాలని వేంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లర్నింగ్ స్టడీ సెంటర్ కో–ఆర్డినేటర్ బాలగొండ గంగాధర్ అన్నారు. స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని డాక్టర్ బీ అర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దూరవిద్య మిగతా విద్యలకు తక్కువ ఏమి కాదని ఈ విద్య ప్రతి పేద,మధ్యతరగతి ప్రజలు మరియు రెగ్యులర్ డిగ్రీ అవకాశం లేక మధ్యలో చదువు ఆపేసిన వారికి జీవితాన్ని ఇచ్చే విద్య దూరవిద్య అని ఆయన పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆపేసిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ,వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు రాజారెడ్డి, ప్రసాద్, తేజేంద్ర,రేష్మా తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగం పల్లి మన జనప్రగతి జూన్ 19:**–అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, భారత్ జోడో ప్రథమ యాత్రికుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా విద్యార్థి, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు కొండాపూర్ లోని ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో నిర్వహించిన వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. యువజన విభాగం మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్, ఎన్ఎస్‌యు ఐ చందానగర్ డివిజన్ అధ్యక్షులు మౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్, సీనియర్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ , ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్ లావణ్ కుమార్, పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు,యువజన, విద్యార్థి,మహిళ మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్లాస్ బాటిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించాలి: కడప ఎమ్మెల్యే మాధవి



**కడప మన జనప్రగతి జూన్ 19:**–పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా గ్లాస్ బాటిళ్ల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి పిలుపునిచ్చారు. కడప నగరంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో మెప్మా శాఖ పర్యవేక్షణలో నూతనంగా ఏర్పాటు చేసిన "కడప స్ప్రింగ్స్ గ్లాస్ వాటర్ బాటిల్స్ యూనిట్" ను ఎమ్మెల్యే మాధవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని తగ్గించేందుకు గ్లాస్ బాటిళ్ల వంటి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం అవసరమన్నారు. నగర ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని గ్లాస్ బాటిళ్లలో అందుబాటులోకి తీసుకురావడంలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. స్థానికంగా ఇటువంటి పరిశ్రమలు, ఉత్పత్తి యూనిట్లు ఏర్పడటం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వినూత్న ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, మెప్మా విభాగం ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో 'ఆపరేషనల్ క్లీన్ స్వీప్' కార్యక్రమం

**- విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపు**




**పులివెందుల అర్బన్, మన జనప్రగతి జూన్ 19:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో ఆపరేషనల్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పులివెందుల పురపాలక సంఘం కమిషనర్ తెలిపారు.నేటి ఉదయం 09:00 గంటలకు స్థానిక రంగనాథ స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని ఇందులో భాగంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ మరియు ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించనున్నారని తెలిపారు.ఈ ఆపరేషనల్ క్లీన్ స్వీప్ అవగాహన కార్యక్రమంలో పులివెందుల పట్టణ ప్రముఖులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల ప్రత్యేక ఆపరేషన్

**● పులివెందుల ఎస్‌డీపీఓ మురళీ నాయక్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ● నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టిన పోలీసులు**





**వేముల మన జనప్రగతి జూన్ 19:**-జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడం,నేరాలకు అడ్డుకట్ట వేయడం,ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా కడప జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ షెల్కే ఆదేశాల మేరకు పులివెందుల ఎస్‌డీపీఓ మురళీ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం వేముల మండల పరిధిలోని స్థానిక కొండ్రెడ్డిపల్లి,నారేపల్లి గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, పాత నేరస్తుల కదలికలపై ఆరా తీశారు.వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు,వ్యక్తుల గుర్తింపు వివరాలను పరిశీలించి,చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఎలాంటి అనుచిత కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ప్రజల సహకారంతో నేరాలను సమర్థవంతంగా నియంత్రించి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో పులివెందుల రూరల్ సి.ఐ శాంతి లాల్,టాఫిక్ సీ.ఐ ప్రసాద్ రావు,వేంపల్లి సి.ఐ నరసింహులు,ఆర్కే వ్యాలీ సి.ఐ శంకర్ రెడ్డి, వేముల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్,ఏ.ఎస్.ఐ చంద్రశేఖర్ (స్వామి),ఆర్కే వ్యాలీ ఎస్.ఐ శ్రీ ప్రియ,తొండూరు ఎస్.ఐ ఘన మద్దిలేటి,లింగాల ఎస్.ఐ డి.జగదీశ్వర్ రెడ్డి తో పాటు పులివెందుల సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

**- లక్కిరెడ్డిపల్లి టీడీపీ మండల అధ్యక్షుడు యనుమల మదన్ మోహన్**



**రాయచోటి స్టాప్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 19:**-ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనుమల మదన్ మోహన్ పిలుపునిచ్చారు.రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలి నుంచి రాయచోటి మాసపేటలోని సాయి శుభ కళ్యాణ మండపం వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు.అనంతరం జరిగే విజయోత్సవ సభలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన విజయాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ విషయాన్ని యనుమల మదన్ మోహన్ గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# పత్తికొండలో ప్రజానాట్యమండలి జిల్లా శిక్షణా తరగతులు ప్రారంభం






**పత్తికొండ మన జనప్రగతి జూన్ 19:**-కళ ద్వారా ప్రజా చైతన్యాన్ని రగిలించే ప్రజానాట్యమండలి పాట ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండలోని చదువుల రామయ్య భవన్ ప్రాంగణంలో ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి పాటలు, డప్పు శిక్షణా తరగతులు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.కార్యక్రమంలో ముందుగా ప్రజానాట్యమండలి జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు వెంకటరాముడు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ, 1943లో ఏర్పడిన ప్రజానాట్యమండలి ప్రజల కోసం కళను వినియోగిస్తూ సామాజిక చైతన్యానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. గ్రామీణ జానపద కళలను పరిరక్షించి, కొత్త తరానికి అందించేందుకు సంస్థ కృషి చేస్తోందని తెలిపారు.రాష్ట్ర బాధ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రజానాట్యమండలి పాటలు ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపాయని అన్నారు. నేటి కళారూపాలు ప్రజా చైతన్యానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు.అరసం రాష్ట్ర నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల కోసం రచించిన పాటలను ప్రజానాట్యమండలి గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్తూ చైతన్యం కల్పిస్తోందన్నారు. సీపీఐ కర్నూలు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ అనేక ప్రజా ఉద్యమాలకు ప్రజానాట్యమండలి పాటలు స్ఫూర్తిగా నిలిచాయని గుర్తు చేశారు.ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.నాగరాజు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతుల్లో కళాకారులు క్రమశిక్షణతో పాల్గొని పాటలు, డప్పు కళారూపాల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి జగన్నాథం, నబీ రసూల్, రాజాసాహెబ్, డప్పు బద్రీ, వర్మ, సుల్తాన్, రామాంజనేయులు, కృష్ణయ్య, నాగేంద్ర, పంపన గౌడ్, కారన్న, గురుదాసు, వీరన్న, సురేంద్ర, గిడ్డయ్యగౌడ్, నెట్టికంటయ్య, జలాపురం కాశి, మాణిక్యం, తిమ్మగురుడు, రఘు, రంగన్న, మాదన్న, గుండుబాషా, సిద్ధు, రవి, శివ, సుంకన్న పాల్గొన్నారు.

# గురుకుల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలి:సీఐటీయూ




**పత్తికొండ మన జనప్రగతి జూన్ 19:**-గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర డిమాండ్ చేశారు. పత్తికొండ పట్టణంలోని చక్రాల రోడ్డులో ఉన్న గురుకుల పాఠశాలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పనికి తగిన వేతనాలు అందడం లేదని, కనీస వేతన చట్టం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. సిబ్బంది కొరత కారణంగా ఉన్న ఉద్యోగులతోనే అదనపు పనులు చేయించుకుంటున్నప్పటికీ వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి అర్హులైన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా పథకాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగులపై వేధింపులు, అకారణ తొలగింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గురుకుల పాఠశాల సీఐటీయూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘం నూతన కమిటీని ఎన్నుకోగా, అధ్యక్షురాలిగా సి. ఈరమ్మ, కార్యదర్శిగా వై. శ్రీలక్ష్మి, కోశాధికారిగా బాట లక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా జె. లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శిగా బి. గౌరమ్మ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గౌరీ, ఎస్. రుతు, సులోచన, నాగవేణి, అనిత, స్వరూప, వహీదా తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన సి.నరసింహులు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 19:**-కడప జిల్లా పులివెందులలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా సి.నరసింహులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు కర్నూలు జిల్లా అరికెర గురుకుల కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా విధులు నిర్వహించిన ఆయన,ఇటీవలే బదిలీపై పులివెందులకు వచ్చారు.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల సొసైటీ సెక్రటరీ ఆదేశాల మేరకు జూన్ 16వ తేదీన ఆయనకు పులివెందుల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా నియామక ఉత్తర్వులు అందాయి.ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం అధికారికంగా పదవీ బాధ్యతలను చేపట్టారు.బాధ్యతలు స్వీకరించిన నూతన ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ సి.నరసింహులుకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, లెక్చరర్లు,ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి,ఘనంగా స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సొసైటీ సెక్రటరీ కి కృతజ్ఞతలు తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్,అధ్యాపకులు,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అందరి సహకారంతో కళాశాలలో ఉత్తమ ఫలితాలు (మంచి రిజల్ట్స్) సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు.విద్యా ప్రమాణాలను పెంచుతూ,పాఠశాల మరియు కళాశాల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వృద్ధుల పట్ల జరుగుతున్న వివక్ష తగదు




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 19:**-వృద్ధుల పట్ల జరుగుతున్న వివక్ష తగదు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. శుక్రవారం జాతీయ, మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి సూచనల మేరకు కర్నూల్ సాయి నగర్, పుల్లయ్య కాలేజీ దగ్గర గల షిరిడి సాయి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధుల హక్కులు, రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు.జడ్జి మాట్లాడుతు వృద్ధుల పట్ల జరుగుతున్న వివక్ష, వేధింపులు,శారీరక, మానసిక, ఆర్థిక మరియు నిర్లక్ష్యంపై సమాజంలో అవగాహన కల్పించడం మరియు వారికి తగిన రక్షణ కల్పించడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.వృద్ధులకు కావలసిన ఉచిత న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చు అని తెలిపారు. తల్లిదండ్రు ల మరియు వృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 గురించి అక్కడి వృద్ధులకు వివరించారు. వృద్ధ తల్లిదండ్రులు తమ పిల్లలనుండి జీవన భృతి పొందే హక్కును ఈ చట్టం కల్పిస్తుందని తెలిపారు.ఈ చట్టం ఆదేశాలను పిల్లలు ఉల్లంఘిస్తే జరమానా లేదా జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. వృద్ధుల సహాయర్థం ప్రతి వృద్ధాశ్రమం లందు, షెల్టర్ హోమ్స్ నందు, బ్యాంకుల నందు, రెవిన్యూ ఆఫీస్ లందు ప్యారా లీగల్ వాలెంటీర్స్ చేత హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు.వీరు వృద్ధులకు సంబంధించిన లీగల్ ఎయిడ్ అప్లికేషన్లను తయారు చేయడంలోనూ వెల్ఫేర్ స్కీములను వివరించడంలోనూ పిల్లలనుండి మెయింటినెన్స్ పొందేందుకు కావలసిన మార్గదర్శకాలను తెలుపడం లోను సహాయ పడుతారని తెలిపారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 ద్వారా ఏవైనా సమస్యలు ఉంటే తన సంస్థకు తెలుపగలరు అని తెలిపారు. ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయ వాది శివరామ చంద్రరావు, షిరిడి సాయి వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు, ప్యారా లీగల్ వాలెంటీర్స్, వృద్ధులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి దాతల సహకరించాలి



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 19:**-ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ సర్వతో ముఖాభివృద్ధికి దాతల సహకారం చాలా అవసరమని డైరెక్టర్ ఆచార్య గడ్డం విజయ ప్రకాష్ పేర్కొన్నారు. ఇటీవలే నూతనంగా డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ట్రిపుల్ ఐటి ఇడుపులపాయ అని ఆయన పేర్కొన్నారు. ఇదంతా ఈ ప్రాంత వాసుల దేనని, పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం కి చెందిన తాను ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాన న్నారు. ఢిల్లీ ఐఐటీ లో పనిచేసే సమయంలో తాను, మరికొందరు అక్కడ దాతలను సంప్రదించి ఐఐటిలో పలు అభివృద్ధి పనులకు విరాళాలు సేకరించామన్నారు. ఆర్జీయూకేటీ వర్సిటీలో ప్రతి పనికి ప్రభుత్వాన్ని ఆశించడం కరెక్ట్ కాదని, దాని ప్రాధాన్యాలు వేరే ఉన్నందున ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి దాతల నుంచి విరాళాలు సేకరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ ట్రిపుల్ ఐటీ లో చదువుకొని ఇద్దరు కలెక్టర్లు అయ్యారని, చాలామంది విద్యార్థులు దేశ, విదేశాలలో ఉద్యోగాలు సాధించి లక్షణమైన జీవితం గడుపుతున్నారన్నారు. వారితోపాటు ఇతర దాతలను సంప్రదించి ట్రిపుల్ ఐటీ లో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. అందుకు ఈ ప్రాంత ప్ర ప్రజలు, మీడియా సహకారం కావాలన్నారు. ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి ఇప్పటినుంచే అధికారులు, అధ్యాపకుల సాయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో రవికుమార్ అకడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఎఫ్ఓ సుధాకర్ రెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక

20 - 06 - 2026

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**చొప్పదండి శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం**

**రాబోయే 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యం**

**ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె కంకణ బద్ధులై పని చేయాలి- మేడిపల్లి సత్యం**

**కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ- వైద్యుల అంజన్ కుమార్**

**రాబోయే కాలానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ- ఆరేపల్లి మోహన్.**

**కరీంనగర్ మన జనప్రగతి జూన్ 19:** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, లతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. యువ నాయకులు,లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను కరీంనగర్ నగరంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ 2004 నుండి ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడిగా యూపీఏ హయాంలో 2004 నుండి 2014 వరకు అనేక చట్టాల రూపకల్పనలో, సంక్షేమ పథకాల రూపకల్పనలో రాహుల్ గాంధీ సలహాలు సూచనలు ఈ దేశానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని, ఇన్ఫర్మేషన్ యాక్ట్ గాని, అదేవిధంగా ఉపాధి హామీ పథకం, రైతు ఎడ్యుకేషన్ లాంటి విప్లవాత్మక చట్టాల రూపకల్పనలో రాహుల్ గాంధీ సహకారం ఎంతో ఉంది అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనకు నిరసనగా ఈ దేశ ప్రజలందరినీ ఐక్యమత్యం చేయాలని, దేశంలో ప్రజలందరూ కుల,మతాలకు అతీతంగా ఐక్య మత్యంగా ఉండాలని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు నాలుగు వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారని, దేశ ప్రజలతో మమేకమైనటువంటి రాహుల్ గాంధీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ, భవిష్యత్తులో దేశానికి ప్రధానమంత్రి కావాలని, ఉన్నత విద్యావంతుడు,సమాజం పట్ల అవగాహన ఉన్న నాయకుడు, ఈ దేశానికి ప్రధానమంత్రి అయితే అందరూ సంతోషిస్తారని, 2029 ఎన్నికల్లో రాహుల్




గాంధీని ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు.వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ.. కాబోయే బావి భారత ప్రధాని యువ నాయకులు, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడిపల్లి సత్యం గారు ముఖ్య అతిథులుగా హాజరై కేకు కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడానికి కాంగ్రెస్ నాయకులు కంకణ బద్ధులై ముందుకు సాగాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నానని, రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో ప్రధాని అయ్యే రాహుల్ గాంధీ ప్రజల ఆకాంక్ష మేరకు పనిచేసే నాయకుడిగా గుర్తింపు పొందిన వారికి కరీంనగర్ జిల్లా పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అర్షమల్లేశం రాజీవ్ గాంధీ బర్త్ డే కేకును కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, పులి ఆంజనేయులు, గౌడ్,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, వెన్నం రజిత రెడ్డి,గడ్డం విలాస్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వరాల నర్సింగం, బొబ్బిలి విక్టర్, కామ్రెడ్డి రాంరెడ్డి, నిహాల్, వెన్న రాజ మల్లయ్య,కుంభాల రాజకుమార్, కొమ్మెర బోయిన సువీన్ యాదవ్, ఇమ్రాన్, దన్ను సింగ్, వసీం, షబానా మహమ్మద్, గడప శ్రీనివాస్, కోడూరు రవీందర్ గౌడ్, ఆకుల ఉదయ్, ముంద మహేష్, మాజీద్ అలీ ఖాన్, మాలోతు మహాలక్ష్మి, దిండిగాల మధు, వేల్పుల వెంకటేష్, అహమ్మద్ అలీ, కపిల్ మాధవ్, మాదాసు శ్రీనివాస్, ఇమ్రాన్ ఘని , పెంట శేఖర్, కాసెట్టి శ్రీనివాస్, ములకల కవిత, హస్తపురం తిరుమల, సుంకరి గణపతి, మన్నె జ్యోతి రెడ్డి, సమీ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, అమీర్, హనీఫ్, స్వప్న శ్రీ, బత్తిని చంద్రయ్య గౌడ్, మూల జయపాల్, సత్తినేని శ్రీకాంత్, మూల కృష్ణారెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండి శరణ్య, హైమద్, ముక్క భాస్కర్, గున్నాల రమేష్, కలీం మొద్దిన్, బషీరుద్దీన్, రంగా నాయక్, రాచర్ల పద్మ, సింగిరెడ్డి రామిరెడ్డి, ఫారూఖ్, గండి గణేష్, అక్బర్ పాల్గొన్నారు.

---

# ఘనంగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

**గొడుగునూరి లక్ష్మారెడ్డి**






**తల్లాడ, మన జనప్రగతి జూన్ 19:** ఏఐసీసీ అగ్ర నాయకులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు.దేశ యువత, రైతులు, కార్మికులు, మహిళలు, వెనుకబడిన వర్గాల సమస్యలను దేశవ్యాప్తంగా ప్రజల మధ్యకు తీసుకెళ్లి వారి గొంతుకగా నిలుస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. మండల కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీకి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, ఖమ్మం జిల్లా కమిటీ డిసిసి జనరల్ సెక్రెటరీ గోవిందు శ్రీనివాస రావు, మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్, మాజీ ఎంపీపీ కంచపోగు వెంకటేశ్వర్లు, వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, మారెళ్ల మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, రాయల రాము, సామినేని రామ అప్పారావు, దుండేటి వీరారెడ్డి, షేక్ ఇమామ్ సాహెబ్, వెంకట నారాయణ రెడ్డి, పొట్టేటి జనార్ధన్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, వేమిశెట్టి నాగన్న, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు( కేవీ), రావుల గోపి గౌడ్, మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్, బొడ్డు వెంకటేశ్వర రావు, భూక్యా అంజయ్య, రత్తయ్య, జయరావు, నాగేశ్వరరావు, అన్నెం కోటి రెడ్డి పాల్గొన్నారు.

---

# ధన్గర్ వాడి పాఠశాలలో రాహుల్ గాంధీ బర్త్డే వేడుకలు

**● విద్యార్థులకు పెన్నులు, పండ్లు పంపిణీ చేసిన ఎన్.ఎస్.యు.ఐ నేత మొహమ్మద్ ఇమ్రాన్**







**కరీంనగర్ మన జనప్రగతి జూన్ 19:** లోక్‌సభ ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నేడు జిల్లా ఎన్ఎస్‌యుఐ మాజీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నగరంలోని ధన్గర్ వాడి ప్రభుత్వ పాఠశాలలో బర్త్ డే కేక్ కట్ చేయడంతో పాటు విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మొహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ... "దేశ ప్రజల కోసం నిరంతరం పోరాడే యువనేత, రాజ్యాంగ పరిరక్షకుడు, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిలిచిన గొప్ప నాయకుడు మన రాహుల్ గాంధీ. భారత్ జోడో యాత్ర ద్వారా దేశాన్ని ఏకం చేసిన ఆయన స్ఫూర్తితో మేము ఈరోజు పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నాము. రాహుల్ గాంధీ ఎప్పుడూ విద్య, వైద్యం, ఉపాధిపై ప్రత్యేక దృష్టి పెడతారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండగా నిలవాలన్నదే మా లక్ష్యం. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. రాబోయే రోజుల్లో కూడా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని" ఆయన తెలిపారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు కే. చేతన్ రెడ్డి, ఎండి సుఫియాన్, కే శివరామకృష్ణ, టి అరవింద్, కిరణ్, రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ బండలు మద్యం బాటిల్ స్వాధీనం




**సత్తుపల్లి, మన జనప్రగతి జూన్ 19:** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన 20 గ్యాస్ బండలు 730 మద్యం బాటిల్స్ సీజ్ చేసినట్లు ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ఎస్సై అశోక్ కుమార్, తన సిబ్బందితో కలిసి కాకర్లపల్లి రోడ్ లో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో గల దూబికుంట్ల వీర రాఘవులు అనే వ్యక్తి ఇంట్లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్యాస్ బండలు, మద్యం బాటిల్స్ ఎక్కువ మొత్తంలో నిల్వ ఉంచినారని తెలిసింది. ఈ విషయం కల్లూరు ఏసీపీ వసుందర యాదవ్ కు వచ్చిన నమ్మకమైన సమాచారం పై బుగ్గపాడు గ్రామంలో దూబికుంట్ల వీర రాఘవులు ఇంట్లో తనిఖీ చేయగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేని 20 గ్యాస్ బండలు, 730 మద్యం బాటిళ్ళు ఉన్నాయని తెలిపారు. వెంటనే ఇద్దరు పంచులను పిలిపించి వారి సమక్షంలో అట్టి ఇంటి యజమానిని విచారించగా దూబికుంట్ల వీర రాఘవులు చెల్లి అయిన సాదు రాధిక బుగ్గపాడు అను ఆమె గత కొంతకాలం నుండి మా గ్రామంలో కిరాణా షాపు నడుపుచ్చున్నదని ఆమె కిరాణాషాపు నడపటం వలన వచ్చే ఆదాయం తన ఖర్చులకు సరిపోకపోవడంతో డబ్బులు సులువుగా సంపాదించాలని అనుకున్నాము అని అన్నారు. ఇటీవల యుద్ధ ప్రభావం వలన గ్యాస్ కు అధిక డిమాండ్ ఉండడంతో మేము ఇద్దరం కలిసి సత్తుపల్లి లో గ్యాస్, వివిధ వైన్ షాపుల వద్ద మద్యం బాటిల్స్ తెచ్చి వాటిని మా ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి ఎక్కువరేటుకి అమ్ముచున్నామని తెలిపారు. నిందుతుల నుండి గ్యాస్ బండలు 20, లిక్కర్ బాటిల్స్ 730 వాటి విలువ 1,45,413 రూపాయలు ఉన్నాయని వెంటనే స్వాదీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగింది అని ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.

---

# శిక్షణా కార్యక్రమాలు విజయవంతం

**● జూన్ 20న వేంసూరులో కీలక శిక్షణ ● అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలి: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**



**కల్లూరు, మన జనప్రగతి జూన్ 19:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమంలో భాగంగా 116–సత్తుపల్లి (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలాలలో జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత అధికారులు, సిబ్బందికి దశలవారీగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బిఎల్ఓ లు, సూపర్వైజర్లు, బిఎల్ఎ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నిబంధనలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, క్షేత్రస్థాయి ధృవీకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, జూన్ 20న వేంసూరు మండలంలోని రైతు వేదికలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మరో శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బిఎల్వో లు సూపర్వైజర్లు, బిఎల్ఎ లు మరియు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

---

# ప్రభుత్వ పాఠశాలలు బంగారు భవిష్యత్తుకు పునాది

**విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు: ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్.**




**చిట్యాల మన జనప్రగతి జూన్ 19:** చిట్యాల మండలం నవాబుపేట ప్రాథమిక పాఠశాల (హెచ్/డబ్ల్యూ)లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించి, అనంతరం చాక్లెట్లు మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్,2 జతల యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన, క్రీడలు మరియు సహపాఠ్య కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలోనే ముఖ్య మంత్రి చేతుల మీదుగా 21 వస్తువులతో కూడా స్కూల్ కిట్ ను కూడా విద్యార్థులకు త్వరలోనే అందించబోతున్నట్టు కూడా తెలియచేశారు..కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి,ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని రకాల సదుపాయాలను వినియోగి ంచుకుంటూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దొడ్డ ఆదర్శ్, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, వెంకటరమణ, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."ప్రభుత్వ బడి బంగారు భవిష్యత్తుకు పునాది" అనే నినాదంతో విద్యార్థుల చేరికలను మరింత పెంచేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రాణదాతగా ‘ఎక్మో’ సాంకేతికత..

**- శ్వాసకోశ, గుండె వైఫల్య బాధితులకు యశోద హాస్పిటల్స్ పునర్జన్మ!**

**- అత్యాధునిక క్రిటికల్ కేర్‌తో వందలాది మందికి సంజీవనిగా సోమాజిగూడ యశోద ఆసుపత్రి!**

**- హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ వై.సూర్య ప్రకాష్**




**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జూన్ 19:** వైద్యశాస్త్రం సాధించిన అద్భుత ప్రగతి, మానవతా దృక్పథం తోడైతే మృత్యువుతో పోరాడుతున్న ప్రాణాలకు సైతం పునర్జీవనం లభిస్తుందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ వై.సూర్య ప్రకాష్ అన్నారు. శ్వాసకోశ, గుండె వైఫల్యంతో తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అత్యాధునిక వైద్య విధానాల ద్వారా అండగా నిలుస్తూ, వందలాది కుటుంబాలలో యశోద ఆసుపత్రి సరికొత్త వెలుగులు నింపింది.ఖమ్మం యశోద మెడికల్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిటికల్ కేర్ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ వై.సూర్య ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని, వైద్యరంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను, క్రిటికల్ కేర్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. “సాధారణ చికిత్సలు, మందులు పని చేయని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, రోగి ప్రాణాలను కాపాడటంలో ‘ఎక్మో’ (ఎక్స్ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్) సాంకేతికత ఒక సంజీవనిలా పనిచేస్తోందన్నారు. గుండె, ఊపిరితిత్తులు పూర్తిగా విఫలమైనప్పుడు.. ఈ ఎక్మో పరికరం బాహ్యంగా కృత్రిమ గుండెగా, ఊపిరితిత్తులుగా మారుతుందన్నారు. ఇది శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు నిరంతరం ఆక్సిజన్‌ను అందిస్తూ, ఆయా అవయవాల పనితీరుకు పూర్తి మద్దతు ఇస్తుందని, తద్వారా రోగి శరీరం సహజంగా కోలుకోవడానికి అవసరమైన అమూల్యమైన సమయాన్ని వైద్యులకు అందిస్తుందన్నారు. ఇప్పటివరకు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో ఇలాంటి వందలాది క్లిష్టమైన కేసులను ఎక్మో ద్వారా విజయవంతంగా పరిష్కరించి, బాధితులకు పునర్జన్మను ప్రసాదించాం“ అని భావోద్వేగంతో వెల్లడించారు. ఒకప్పుడు ప్రాణాలు దక్కడం అసాధ్యం అనుకున్న పారాక్వాట్ విషప్రభావం, తీవ్రమైన డ్రగ్ ఓవర్ డోస్ వంటి ప్రాణాంతక కేసుల్లో సైతం యశోద హాస్పిటల్స్ అద్భుత ఫలితాలను సాధిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక డయాలసిస్ విధానాలు, ఎక్మో థెరపీల సమ్మేళనంతో రోగులను మృత్యుముఖం నుండి క్షేమంగా బయటకు తీసుకురాగలుగుతున్నామని చెప్పారు. గత దశాబ్ద కాలంలో క్రిటికల్ కేర్ వైద్యరంగం సాధించిన అసాధారణ ప్రగతికి ఈ అత్యాధునిక విధానాలే నిదర్శనమని ఆయన కొనియాడారు.యశోద హాస్పిటల్స్ కేవలం వైద్యం అందించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలు, మల్టీ డిసిప్లినరీ నిపుణుల బృందం, ఎవిడెన్స్–బేస్డ్ (నిరూపిత) ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్‌తో రోగుల సేవలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తోందని వైద్యులు తెలిపారు. ఐసీయూ వైద్యంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ఆధునిక ఇంటెన్సివ్ కేర్ ప్రాణాలను ఎలా కాపాడుతుందో, రోగులు త్వరగా కోలుకోవడంలో ఇది ఎంతటి కీలక పాత్ర పోషిస్తుందో వివరించడానికే ఈ ‘ఐసీయూ అవేర్నెస్‘ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.మానవీయ విలువలతో కూడిన అత్యాధునిక వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే సంకల్పంతో యశోద హాస్పిటల్స్ ముందుకు సాగుతోందని వైద్యులు ముగించారు. ఈ విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మేనేజర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ మేనేజర్లు పరమేశ్, నాగార్జున, బాలకృష్ణలు పాల్గొని ప్రసంగించారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో “ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన“ కార్యక్రమం










**కరీంనగర్ మన జనప్రగతి జూన్ 19:** 2047 నాటికి భారతదేశాన్ని నైపుణ్యాభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచానికి మానవ వనరులను అందించే దేశంగా తీర్చిదిద్ది, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం “వికసిత్ భారత్“ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన “ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన“ కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారిని ప్రోత్సహించడం ఈ పథక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.యువశక్తి దేశ అభివృద్ధికి కీలకమని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పలు ప్రోత్సాహక కార్యక్రమాలను చేపడుతున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది యువతకు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని వెల్లడించారు.కరీంనగర్ జిల్లాకు చెందిన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి రంగంలో ముందుకు రావాలని మేయర్ పిలుపునిచ్చారు. యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు, ప్రోత్సాహకాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్, శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, అదనపు కలెక్టర్‌తో పాటుపలువురు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తలసేమియాకు బోన్‌మ్యారో చికిత్స శాశ్వత పరిష్కారం

- **ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్**
- **సంకల్ప సచ్వంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హెల్‌ఎల్‌ఏ పరీక్షలు**



**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జూన్ 19:** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు బోన్‌మ్యారో వైద్య చికిత్స మాత్రమ శాశ్వత పరిష్కారం అని, ఈ చికిత్స విజయవంతమైన కేసులు చాలా తక్కువగా ఉన్నాయని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని రితన్య డేకేర్ సెంటర్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు, వారి కుటుంబ సభ్యులకు హెచ్ఎల్ఏ(హ్యూమన్ ల్యూకోసైట్ యాంటిజెన్) వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 కుటుంబాలకు సంబంధించి 45 మంది నుండి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ... తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సంకల్ప సంస్థ చేస్తున్న సేవలు శ్లాఘనీయమైనవని అన్నారు. తలసేమియాను శాశ్వతంగా నయం చేసే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి) చికిత్స కోసం రోగికి, దాతకు మధ్య జన్యుపరమైన పోలికలను గుర్తించేందుకు ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. వేలాది రూపాయల ఖర్చుతో కూడుకున్న ఈ హెచ్.ఎల్.ఏ పరీక్షలను పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉచితంగా ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే ఈ పరీక్షలు పూర్తి చేసుకుని సరైన దాత లభిస్తే, ఆపరేషన్ విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతోనే ఈ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించామని, ల్యాబ్ ఫలితాల ఆధారంగా తదుపరి వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ సతీష్‌కుమార్, ఆరోగ్యశ్రీ డీఎం డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, పి.రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

**- ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలి**

**- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**

**- రఘునాథపాలెం మండలం కేంద్రంలో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి జూన్ 19:** ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కు ప్రజలందరూ తమ పూర్తి వివరాలతో స్వచ్ఛందంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వివరాలు, కావాల్సిన ధృవీకరణలు బూత్ స్థాయి అధికారి సందర్శన సందర్భంగా సిద్ధం గా ఉంచాలన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174